క్లుప్తంగా

తెగుళ్లపై అవగాహన



మాట్లాడుతున్న శంకరరావు

మందస: జీడిమామిడి పంటలకు తెగుళ్లు వ్యాపించకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని ఉద్యానవనశాఖ సహాయాధికారి మేడిమి శంకరరావు అన్నారు. గిరిజన ప్రాంతాలైన సాబకోట, భావనాపురం గ్రామాల్లో శనివారం తోటబడి, అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొగమంచు విపరీతంగా కురుస్తున్న నేపథ్యంలో పూతదశలో ఉన్న జీడిమామిడి తోటలకు టీదోమ తెగులు సోకే అవకాశముందన్నారు. జీడి చెట్లు లేత చిగురు, మొగ్గ, పూత, పిందె దశలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. తెగుళ్ల నివారణకు వినియోగించాల్సిన మందులు, పిచికారీ చేయాల్సిన విధానం వివరించారు. సర్పంచ్ సవర సంధ్య, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు సవర రాము, సవర ధర్మారావు పాల్గొన్నారు.

రావివలసలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు



మల్లన్న సన్నిధిలో పారిశుద్ధ్య పనులు పర్యవేక్షిస్తున్న అధికారులు

టెక్కలి: శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రావివలస గ్రామంలో పంచాయతీ అధికారులు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు డీఎల్‌పీవో ఎస్.హరిహరరావు, పంచాయతీ కార్యదర్శి సీహెచ్ మధుబాబు ఆధ్వర్యంలో పనులు జరిగాయి. అలాగే భక్తులకు మంచినీటి సదుపాయం కల్పించారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



పేదలకు దుప్పట్లు అందజేస్తున్న దృశ్యం

మందస: మందసలోని కొత్తవీధికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ పట్నాల మోహనరావు ఆచారి తన ఉదారతను చాటుకున్నారు. ఈయన అమెరికాలో క్లినికల్ ప్రొఫెసర్‌గా డిపార్ట్‌మెంట్ ఆఫ్ రేడియేషన్ ఒంకోలజీ విధులు నిర్వహిస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఆనందగిరి కొండపై ఉన్న రాజుల కాలం నాటి గంగాధర, గరుడ గోవింద ఆలయాలను శుభ్రం చేయించారు. పొత్తంగిలోని పొత్తీశ్వరాలయం, మందస పట్టణాల్లో వృద్ధులకు దుప్పట్లు పంపిణీని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన కార్యదర్శి శానాపతి కిశోర్‌కుమార్, పొత్తంగి సర్పంచ్ దల్లి కిరణ్‌కుమార్‌రెడ్డి మోహనరావు సోదరుడు మనోహర్ ఆచారి, చేతుల మీదుగా జరిగింది. వృద్ధులు, రోగులు, నడవలేని వారికి ఆలయ దర్శనానికి శనివారం ప్రత్యేకంగా ఆటోలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బాడ రామారావు, బాకి ప్రధాన్ పాల్గొన్నారు.

ఉచిత ప్రసాదాల కౌంటర్ వద్ద తోపులాట



ప్రసాదం కోసం ఎగబడుతున్న భక్తులు

టెక్కలి: శివరాత్రి సందర్భంగా టెక్కలి మండలం రావివలస మల్లన్న ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత ప్రసాదాల వద్ద స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. దేవదాయ ధర్మాదాయ శాఖాధికారులు ఒక్క కౌంటరే ఏర్పాటు చేశారు. దీంతో ప్రసాదాల కోసం భక్తులు ఎగబడడంతో తోపులాట చోటు చేసుకుంది. నామమాత్రంగా ప్రసాదాలు అందించేందుకు అధికారులు ఒక్క కౌంటరే ఏర్పాటు చేశారంటూ భక్తులు మండిపడ్డారు.

విద్యుత్ సిబ్బంది ప్రసాదాల పంపిణీ



భక్తులకు ప్రసాదాలను అందజేస్తున్న దృశ్యం

టెక్కలి: శివరాత్రి పర్వదినం సందర్భంగా రావివలస మల్లన్న దర్శనానికి వచ్చిన భక్తులకు స్థానిక సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ శాఖాధికారులు శనివారం ఉచితంగా ప్రసాదాలు అందజేశారు. ఏడీ ఎస్.శ్రీనివాసరావు నేతృత్వంలో చక్కెర పొంగలి, పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

శివ.. శివ.. శంకరా..

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శైవక్షేత్రాలన్నీ భక్తజనంతో కళకళలాడాయి. శనివారం తెల్లవారుజాము నుంచే ఆలయాలకు వెళ్లి క్షీరాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. శివనామ స్మరణతో అన్ని గ్రామాలు మారుమోగాయి. రోజంతా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఏకాహం భజనలు జరిగాయి. శనిత్రయోదశి విశేష పుణ్యకాలం కూడా తోడవ్వడంతో భక్తులు ప్రదోష వేళ పూజలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. లింగోద్భవవేళలో రుద్రాభిషేకాలు, విశేషపూజలు చేశారు. వివిధ ఆలయాల్లో సహస్ర దీపాలంకరణ సేవల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు, దేవదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. స్వచ్ఛంద సంస్థలు భక్తుల సేవలో నిమగ్నమయ్యాయి. పలువురు ప్రముఖులు పూజల్లో పాల్గొన్నారు.



టెక్కలి రావివలసలో ఎండల మల్లన్న కు పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, జెడ్పీటీసీ సభ్యురాలు వాణి



టెక్కలి: రావివలస ఎండల మల్లన్నకు పూజలు చేస్తున్న భక్తులు



కవిటిలో ఏకాహం భజన కాలక్షేపం నిర్వహిస్తున్న కళాకారులు



నందిగాం ఉమాఅగస్త్యేశ్వరస్వామి ఆలయంలో బారులు తీరి ఉన్న భక్తులు



సంతబొమ్మాళి: నౌపడ గ్రామంలోని శివాలయం వద్ద భక్తజనం



ఇచ్ఛాపురం: నర్మదేశ్వరాలయంలో శివలింగానికి ప్రత్యేక అభిషేకంలు చేస్తున్న అర్చకులు



ఇచ్ఛాపురం: సత్యసాయిబాబా మందిరంలో కుంకుమ పూజల్లో భక్తజనం



టెక్కలి: రావివలస ఎండల మల్లన్నకు శీర్షాభిషేకం పూజలు చేస్తున్న కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, రామ్మోహన్‌రావు



కవిటి: జగతిలోని జగదీశ్వరాలయంలో స్వామి దర్శనానికి బారులుతీరిన భక్తులు



టెక్కలి: రావివలస మల్లన్న దర్శనానికి చెరువు గట్టు మార్గం గుండా వెళ్తున్న భక్తులు



వజ్రపుకొత్తూరు: బెండి నందికేశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు



కవిటి: నెలవంకలో పవిత్రజలాల శోభాయాత్రలో మహిళలు



కోటబొమ్మాళి: కొత్తపేట పంచాయతన ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు




టెక్కలి రూరల్: ఎన్టీఆర్ కాలనీలోని ఉమా రామ లిగేశ్వర స్వామి అలయం వద్ద క్యూలో భక్తులు



మందస: కొండ మీద కోవెల వద్ద భక్తులు



వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి నీలకంఠేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



పలాస:మహదేవిపురం స్వయంభూలింగేశ్వర దేవాలయంలో పూజలు



కంచిలి: పుడాభద్ర ఆలయంలో పూజలందుకొంటున్న శివుడు



ఇచ్ఛాపురం రూరల్: తిప్పనపుట్టుగ త్రికుటేశ్వర ఆలయం శివలింగం వద్ద శివమాలధార భక్తులు



సోంపేట: కొర్లాం తారకేశ్వర దేవాలయంలో కుంకుమ పూజల్లో పాల్గొన్న భక్తులు

ఘనంగా రామకృష్ణ సేవా సంఘం వార్షికోత్సవం



మాట్లాడుతున్న చైర్మన్ గిరిబాబు

కాశీబుగ్గ: పలాసలోని శ్రీరామకృష్ణ సేవా సంఘం 64వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. సంఘ ఉపాధ్యక్షుడు మోహన్ మాస్టారు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు హాజరై సంఘం చేస్తున్న సేవలను కొనియాడారు. పలాస ఎంపీడీవో రమేష్ నాయుడు, సామాజిక ఆసుపత్రి డాక్టర్ మేఘనా, బాలకృష్ణ స్వామి, సుభాష్ మాస్టార్, కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నార. క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. చిన్నారుల నృత్యాలు అలరించాయి.

వైభవంగా దీపారాధన



కాశీబుగ్గ: పలాస రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న రామాలయ ఆవరణలో శనివారం రాత్రి దీపారాధన మహోత్సవం ఘనంగా జరిగింది. శివలింగం, ఓం ఆకారంలో మహిళలు దీపాలు వెలిగించి ఆకట్టుకున్నారు. భక్తులు దీపాలకు పూజలు చేశారు.

సుధాకర్‌కే మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

రణస్థలం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిపించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. రణస్థలం మండలం పైడిభీమవరం, కోష్ట పంచాయతీల్లో శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని సుధాకర్‌కు ఓటు వేయాలని కోరారు. వచ్చే నెల 13న ఎన్నికల్లో సుధాకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. తొలుత పైడిభీమవరంలోని షిర్డీసాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, నాయకులు మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, పైడి శ్రీనివాసరావు, మైలపల్లి కామరాజు, ఆకల శ్రీనివాసరావు, మునకాల దుర్గారావు, అల్లంపల్లి భాషా, పిసిణి హరిబాబు, నారాయణ అప్పారావు, పిప్పళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గృహ సారథులకు శిక్షణ

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 31 వార్డులకు చెందిన గృహ సారథులకు ఆదివారం శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ఈ మేరకు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు క్యాంపు కార్యాలయం నుంచి శనివారం ప్రకటన విడుదలైంది. ఉదయం తొమ్మిది గంటల నుంచి పలాసలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శిక్షణ ప్రక్రియ జరగనుంది. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్‌చార్జిలు, బూత్ కమిటీ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు హాజరు కావాలని ప్రకటనలో కోరారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం నుంచి నిర్వహిస్తున్న ధర్మాన ప్రీమియర్ లీగ్ సీజన్ నాలుగు క్రికెట్ టోర్నమెంట్ (డే అండ్ నైట్) ఉత్సాహంగా జరిగింది. మొత్తం 46 జట్లు పాల్గొనగా నాకౌట్ పద్ధతిలో పోటీలు నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా క్రికెట్ పోటీలు ఆర్ఎస్‌పీ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తుంది. శనివారం రాత్రి ఈ పోటీలను పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్ తిలకించారు.

మహామృత్యుంజయ హోమం



హోమం చేస్తున్న దంపతులు

కంచిలి: మండపల్లి గ్రామంలోని వానప్రస్థాశ్రమం ఆవరణలో సీతయ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా మహామృత్యుంజయ హోమం ఘనంగా జరిగింది. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హోమాది కార్యక్రమాలు జరిగాయి. ఇక్కడ రుద్రాక్షలతో రూపొందించిన శివలింగం వద్ద హోమాది కార్యక్రమాలను వేదపండితులతో చేపట్టగా పలువురు దంపతులు పూజలో కూర్చున్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం: పదో తరగతి విద్యార్థులకు శ్రీశయన చైతన్య దీపిక ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను శనివారం పంపిణీ చేశారు. లాలాపేట సామాజిక భవనంలో శ్రీశయన సామాజిక వర్గం అధ్యక్షుడు దేవాడ మోహన్‌రావు అధ్యక్షతన 180 మంది పిల్లలకు తెలుగు, ఇంగ్లిషు మీడియం మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తమ ఫలితాలు సాధించే తమ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పి.గిరిబాబు, ఎస్.మోహన్‌రావు, డి.వీర్రాజు, డి.లోకనాథం, ఎం.జోగారావు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు



ధర్మపురంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో శ్రీకాకుళం మెడికవర్, ధర్మపురంలో రాగోలు జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. వైద్య సిబ్బంది రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. శస్త్రచికిత్సకు అవసరమైన రోగులను వైద్యులు డాక్టర్ భూపతి, డాక్టర్ రాసికలు సంబంధిత ఆస్పత్రులకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో తిప్పన దుర్యోధనరెడ్డి, రోకళ్ల భాస్కర్, దుంగు భాస్కర్, హేమంత్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శివపార్వతుల కల్యాణ నాటకం



నాటక ప్రదర్శనలో చిన్నారులు




లక్ష దీపారాధనలో మహిళలు

కాశీబుగ్గ: పలాస సత్యసాయి మందిరంలో సత్యసాయి భక్తుల కుటుంబాలకు చెందిన చిన్నారులు శనివారం ప్రదర్శించిన శివపార్వతుల కల్యాణం నాటకం ఆహూతులను ఆకట్టుకుంది. ప్రాథమిక స్థాయి విద్యనభ్యసిస్తున్న పిల్లలు వివిధ పాత్రలతో అలరించారు. అలాగే డెంకివీధిలోని పెంటపోలమ్మ తల్లి ఆలయం వద్ద లక్ష దీపారాధన వైభవంగా జరిగింది.

పులకించిన మహేంద్రగిరులు



కొండపై వంటలు చేసుకుంటున్న భక్తులు



విద్యుద్దీపాల అలంకరణలో ధర్మరాజు ఆలయం



నడక దారిలో మహేంద్రగిరుల యాత్రకు వెళ్తున్న భక్తులు

ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో ఉన్న మహేంద్రగిరి పర్వతాలు శివరాత్రి సందర్భంగా భక్తజనంతో పులకించిపోయాయి. శుక్రవారం రాత్రి నుంచే కాలినడకన, వివిధ వాహనాల్లో గిరులపైకి భక్తులు చేరుకున్నారు. సుమారు రెండు లక్షల మంది భక్తులు మహేంద్రగిరి పర్వతాలపై ఉన్న జుధిష్ట మహారాజ్, కుంతీదేవాలయం, భీమాలయాల్లో పూజలు చేసినట్టు ఒడిశా అధికారులు తెలిపారు. గంజాం జిల్లా కలెక్టర్, ఎస్పీలు కొండపైనే బస చేసి భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు. పలాస నుంచి మందస మీదుగా సాబకోట వరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపింది. అక్కడి నుంచి కాలినడక భక్తులు కొండలపైకి చేరుకున్నారు. పలు ఆధ్యాత్మిక సంఘాలు భక్తులకు అన్నదానాలు చేశారు. ఇతర సౌకర్యాలు కల్పించారు.

-మందస, కాశీబుగ్గ